క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో ధ్వజపట ఊరేగింపు

మచిలీపట్నంటౌన్: నగరంలోని రాబర్ట్‌సన్‌పేటలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ధ్వజపట ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తాడేపల్లి నాంచారయ్య దంపతులు ఈ కార్యక్రమానికి అంకురారోపణ చేశారు. అలాగే కొప్పర్తి నరసింహామూర్తి బ్రదర్స్ ఆధ్వర్యంలో నిత్య బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పి.లక్ష్మీలీలా భాగవతారిణిచే వల్లి కల్యాణం హరికథా కాలక్షేపం చేపట్టారు.

వైఎస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



పెడన: పట్టణంలోని 11వ వార్డుకు చెందిన తాత లక్ష్మణరావు ఇటీవల ఆకస్మికంగా మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు వైఎస్సార్ బీమా పథకం కింద మట్టి ఖర్చులు నిమిత్తం తక్షణ సాయంగా రూ.10 వేలను మంగళవారం అందజేశారు. మిగతా బీమా నగదును త్వరలో అందజేస్తామన్నారు. కార్యక్రమంలో వార్డు సచివాలయ కన్వీనర్ ముత్యాల మురళి, సచివాలయ సిబ్బంది ప్రమీల, వలంటీర్ పాల్గొన్నారు.

ఘనంగా రాజగోపుర ప్రతిష్ఠా వార్షికోత్సవం



నడకుదురు(చల్లపల్లి): నరకాసుర సంహార క్షేత్రంగా ద్వాపర యుగం నుంచి ప్రత్యేక అనుబంధం కలిగిన నడకుదురులోని ప్రాచీన మహిమాన్విత శైవక్షేత్రం శ్రీ పృథ్వీశ్వర స్వామి దేవస్థానంలో రాజగోపుర ప్రతిష్ఠా వార్షికోత్సవం ఘనంగా జరిగాయి. దేవదాయ శాఖ ఈఓ యార్లగడ్డ వాసు పర్యవేక్షణలో ఆలయ అభివృద్ధి ప్రదాత మండవ రవీంద్ర ఆధ్వర్యంలో రాజగోపురానికి, ద్వాదశ జ్యోతిర్లింగ, అష్టాదశ శక్తిపీఠ విగ్రహాలకు, పరివార దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని పాటలీవనంలో మండవ రవీంద్ర – రమణి కుమారి, డాక్టర్ యార్లగడ్డ మధుకిరణ్ – డాక్టర్ సింధూర దంపతులు, గ్రామ ప్రముఖులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న సమారాధన జరిగింది. గ్రామ సర్పంచ్ గొరిపర్తి సురేష్ బాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, మల్లుపెద్ది త్రివిక్రమరావు, గొరిపర్తి రమేష్, నాదెళ్ల శివరామకృష్ణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా వేసవి శిక్షణ శిబిరాలు



మచిలీపట్నంటౌన్: నగరంలోని పలు గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 23వ రోజు శిబిరంలో ఉపాధ్యాయిని వై.జయలక్ష్మి విద్యార్థులతో ఖోఖో ఆటలు ఆడించారు. ముగ్గులు, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పుస్తకాలు చదివించి కథలు చెప్పారు. ఉపాధ్యాయిని విజయ యోగా, ధ్యానం చేయించి భగవద్గీత 12వ అధ్యాయంలోని 19వ శ్లోకాన్ని నేర్పించి తాత్పర్యాన్ని వివరించారు. అలాగే ఈడేపల్లి, చిలకలపూడి గ్రంథాలయాల్లో చిన్నారులకు కోలాటం నేర్పించి చెస్, లూడో, క్యారమ్స్ ఆటలు ఆడించారు. భగవద్గీత శ్లోకాలు నేర్పించడంతో పాటు నీతికథలు చెప్పారు. కార్యక్రమాలను ఉప గ్రంథాలయాధికారి ఎంవీడీటీ నగేష్ పర్యవేక్షించారు.

సంక్షేమ పథకాలతో చరిత్ర సృష్టించిన సీఎం వైఎస్ జగన్

- ఘనంగా వైఎస్సార్ సీపీ నాలుగేళ్ల పాలన పండుగ
- కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే సింహాద్రి



అవనిగడ్డ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి, నాయకులు

అవనిగడ్డ: దేశంలో ఎక్కడా అమలు కానన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి, ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన విధానం, పరిపాలనా దక్షత ఏపీకి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందన్నారు. ఆయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగు జాడల్లో జగన్ పాలన సాగిస్తున్నారని చెప్పారు. ఆయన రెండగులు వేస్తే జగన్ పది అడుగులు వేస్తున్నారని ఎమ్మెల్యే సింహాద్రి తెలిపారు.

జగన్ పరిపాలన దక్షతకు నిదర్శనం

పాదయాత్రలో చేసిన వాగ్దానాలను మేనిఫెస్టోలో పెట్టడం వాటిలో 98 శాతం హామీలు నెరవేర్చడం ద్వారా రాష్ట్ర యావత్తు ప్రజానీకం నువ్వే మా నమ్మకం జగనన్న అంటున్నారన్నారు. చంద్రబాబువి మొదటి నుంచి వెన్నుపోటు రాజకీయాలేనని, పవన్‌కళ్యాణ్ వెనుక ఉన్నది వెన్నుపోటు కుటుంబం నుంచి వచ్చిన నాదెళ్ల మనోహర్ ఉన్నారని చెప్పారు. పవన్‌కళ్యాణ్ తన బలమని చంద్రబాబు నమ్ముతున్నారని, ఆయనేమో సీఎం అవలేనని చేతులెత్తేయడంతో పవన్‌కళ్యాణ్‌తో ఉన్న యువత జగన్‌మోహన్‌రెడ్డి వైపు చూస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. విశాఖ సమ్మిట్‌లో 13.50 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడమే జగన్ పరిపాలన దక్షతకు నిదర్శనమన్నారు. ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

పేదల ఆర్థిక ప్రగతికి ప్రభుత్వం కృషి



విద్యార్థినులకు నగదు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు, నరసింహారావు

చల్లపల్లి: రాష్ట్రంలో నిరుపేద కుటుంబాల ఆర్థిక ప్రగతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. స్థానిక గ్రామ సచివాలయం-4 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. గ్రామంలో 410 ఇళ్లకు వెళ్లి వారికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు. గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా పేదల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు.

ప్రతిభావంతులకు నగదు బహుమతులు

చల్లపల్లి: ప్రతిభావంతులైన విద్యార్థినులు ఆసక్తి కలిగిన విద్యలో రాణించాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. చల్లపల్లి మండలం కొత్తమాజేరుకు చెందిన విద్యార్థినులు అవనిగడ్డ శ్రీకృష్ణప్రియ ఎంపీసీలో 463/470 మార్కులు, ముదునూరి ఆశ్రిత సీఈసీలో 475/500 మార్కులు సాధించారు. వారికి మంగళవారం చల్లపల్లిలో మాజేరు పీఏసీఎస్, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే రమేష్ బాబు, కడవకొల్లు నరసింహారావు చేతులమీదుగా పీఏసీఎస్ చైర్మన్ అరజా శివశంకర్ అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో పార్టీ మండల ఇన్‌చార్జి ఇంకొల్లు శేషగిరి, సీనియర్ నాయకులు మోపిదేవి ద్వారకానాథ్, తుమ్మల వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు వల్లూరు ఉమా, పీఏసీఎస్ చైర్మన్లు పాగోలు ఫణి, అరజా శివశంకర్, పేరం నాగిరెడ్డి, తహసీల్దార్ కే గోపాలకృష్ణ, ఇన్‌చార్జి ఎంపీడీఓ అరుణ కుమారి, ఈఓఆర్డీ అశోక్, పీఆర్ ఏఈ, బొప్పన శ్రీనివాసరావు, ఈఓ సుకుమార్, సొసైటీ సీఈఓ ఎస్.ఎస్.చక్రపాణి, పార్టీ నాయకులు వెనిగళ్ల జగదీష్, బొందలపాటి లక్ష్మి, మద్దాల వీరాస్వామి, యర్ర గంగాధరరావు, బళ్లా లలితకుమారి, కళ్లేపల్లి లక్ష్మీనారాయణ, తమ్ము మనోజ్, పర్సస్లు పల్లి కోటేశ్వరరావు, మోతుకూరి నాగమల్లేశ్వరరావు, ఏఎంసీ డైరెక్టర్ మోతుకూరి కొండలు, గ్రామ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

తొలగిన నిషేధిత భూముల సమస్య

వాడివేడిగా సాగిన సర్వసభ్య సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ లతీఫ్‌పాషా

కోడూరు: రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేసిన 22ఏ నిషేధిత భూముల సమస్యను కోడూరు మండలంలో పూర్తిస్థాయిలో పరిష్కరించినట్లు తహసీల్దార్ షేక్ లతీఫ్‌పాషా చెప్పారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కొండవీటి వెంకటకుమారి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. మండలంలో 6,947 మంది రైతులకు సంబంధించిన 9,594 ఎకరాల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించి, ప్రస్తుతం రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించినట్లు తహసీల్దార్ తెలిపారు. నిషేధిత జాబితా నుంచి భూమిని తొలగించినట్లు అర్హులైన రైతులందరికీ పట్టాలను అందజేస్తామన్నారు. పాఠ్య పుస్తకాలు, జగనన్న విద్యాకానుక కిట్లు ఇప్పటికే ఎమ్మార్సీ కార్యాలయానికి చేరాయని, పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే విద్యార్థులకు వీటిని అందించనున్నట్లు ఎంఈఓ టీవీఎం రామదాసు తెలిపారు.

నిధులు సద్వినియోగం చేసుకోవాలి

మండలంలోని 1,170 డ్వాక్రా గ్రూపులకు వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.41.80 కోట్ల నగదు మహిళల ఖాతాల్లో జమ చేశామని ఏపీఎం శ్రీనివాసరావు తెలిపారు. వి.కొత్తపాలెం గ్రామంలో రూ.12 లక్షల నిధులతో రక్షిత మంచినీటి పథకం ట్యాంకులకు మైక్రో ఫిల్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్ తెలిపారు. వైఎస్సార్ పశు బీమా పథకం ద్వారా రైతులకు గేదల కొనుగోళ్లకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తుందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి షఫీ తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద ప్రత్యేక నిధులు కేటాస్తున్నారని, వీటిని పంచాయతీలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ పాండురంగరావు కోరారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎంపీటీసీలు అధికారులకు వివరించారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు..

మూడు నెలలకొసారి నిర్వహించే నిర్వహించే సర్వసభ్య సమావేశానికి పలు శాఖలాధికారులు గైర్హాజరవడంపై ఎంపీడీఓ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశం గురించి పది రోజుల ముందే సమాచారం ఇచ్చినా కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై మండిపడ్డారు. ముఖ్య శాఖలైన విద్యుత్, ఆర్‌అండ్‌బీ, మత్స్యశాఖ, అగ్నిమాపక శాఖలాధికారులు సమావేశానికి హాజరు కాలేదని, ఈ శాఖలాధికారులకు మెమోలు జారీ చేసినట్లు ఎంపీడీఓ తెలిపారు.

ప్రజా ప్రతినిధులందరూ సమావేశానికి హాజరవుతుంటే అధికారుల బాధ్యతారాహితంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పి.సత్యనారాయణ, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

మత్స్యకార భరోసా పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి

అవనిగడ్డ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో బీసీలు మరింత అభివృద్ధి పథంలో ముందుకెళ్తున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. స్థానిక శాసనసభ్యుని కార్యాలయ ఆవరణలో మత్స్యకార భరోసా పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సింహాద్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎవరూ అమలు చేయని విధంగా బీసీల అభ్యున్నతి కోసం సీఎం జగన్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. వేట విరామ భృతి, డీజిల్ సబ్సిడీ, ఆధునిక పరికాల అందజేత వంటి కార్యక్రమాలు అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని 5,246 మంది లబ్ధిదారులకు రూ.5.24 కోట్ల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఏడీ సీహెచ్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గుఱ్ఱం బసవయ్య, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ మద్ది చిన్నా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి స్థల పరిశీలన



ట్యాంక్ నిర్మాణానికి కొలతలను పరిశీలిస్తున్న నరసింహారావు

కోడూరు: తీర ప్రాంత ప్రజలకు నీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారంగా ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపడుతున్నట్లు వైఎస్సార్ సీపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు తెలిపారు. మండలంలోని ఊటగుండం గ్రామంలో ట్యాంకు నిర్మించే ప్రాంతాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు. ప్రస్తుతం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని ఊటగుండం, ఇరాలి, రామకృష్ణాపురం గ్రామాలకు చెందిన ప్రజలకు ఎదురుమొండి పంపింగ్ స్కీమ్ నుంచి పైపులైన్ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు నరసింహారావు తెలిపారు. అయితే ఈ పంచాయతీ పరిధిలో ఓవర్ హెడ్ ట్యాంక్ లేకపోవడంతో పంపింగ్ స్కీమ్ నుంచి వచ్చే నీటిని నిల్వ చేసే అవకాశం లేకుండా పోయిందన్నారు. విషయాన్ని గమనించిన స్థానిక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు నీటిని నిల్వ చేసేందుకు ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం అవసరమని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల ద్వారా ప్రభుత్వానికి నివేదించారని, ట్యాంక్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని చెప్పారు. అనంతరం ట్యాంకు నిర్మాణ ప్రాంతంలో కొలతలు వేశారు. జెడ్పీటీసీ యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, పార్టీ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, జిల్లా రైతు విభాగం కార్యదర్శి కొండవీటి వీరవెంకటనారాయణరావు, బీసీ సెల్ చేబోయిన కృష్ణారావు, ఎంపీటీసీ బడే గంగాధరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పి.సత్యన్నారాయణ, ఏఈ వి.ప్రకాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే ధ్యేయం



మిల్క్ మిషన్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ ఆంజనేయులు తదితరులు

కృత్తివెన్ను: పాడి రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ సంస్థ పని చేస్తోందని కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. యండపల్లి పాలసేకరణ కేంద్రంలో 1,33,069 రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటరైజ్డ్ మిల్క్ మిషన్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా పశువులకు దాణాలతో పాటు, మెడిసిన్స్‌ను సబ్సిడీపై అందిస్తున్నామన్నారు. పాడిరైతు మరణిస్తే వారి కుటుంబాన్ని ఆదుకునేలా క్షీరబంధు, పాడిరైతుల ఇంట వివాహ సమయంలో కల్యాణమస్తు పథకాలను అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా బోర్డు డైరెక్టర్ అర్జా నగేష్, గుడ్లవల్లేరు పాలశీతల కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ, సంఘ అధ్యక్షుడు సాయిబాబు, రూట్ సూపర్‌వైజర్ సీహెచ్ వరప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

మిల్క్ టెస్టింగ్ మిషన్ ప్రారంభం

బంటుమిల్లి: మండల పరిధిలోని కొర్లపాడు పాల ఉత్పత్తిదారుల సంఘంలో కొత్తగా ఏర్పాటు చేసిన మిల్క్ టెస్టింగ్ కంప్యూటర్ మిషన్‌ను సోమవారం జిల్లా యూనియన్ చైర్మన్ ఆంజనేయులు ప్రారంభించారు. జిల్లా యూనియన్ సభ్యులు ఏ.నగేష్ బాబు, మేనేజరు టి. సత్యన్నారాయణ, మాజీ సర్పంచ్ బి. గాంధీ, సూపర్‌వైజర్ వరప్రసాద్, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం



మాట్లాడుతున్న చంద్రమౌళి, పక్కన నాయకులు

మచిలీపట్నంటౌన్: బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చంద్రమౌళి అన్నారు. స్థానిక ఓ రెసిడెన్సీలో మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. చంద్రమౌళి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ తొమ్మిదేళ్ల పాలన పూర్తయ్యిందని కేంద్రం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. మచిలీపట్నం అభివృద్ధికి కేంద్రం చిత్తశుద్ధితో నిధులు మంజూరు చేసి స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేసిందన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజాబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి సోడిశెట్టి బాలాజీ, మత్స్యకార విభాగం నాయకుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వైర్లు తెగిపడి గేదెలు మృతి

అవనిగడ్డ: స్థానిక పంచాయతీ పరిధిలోని కొత్తఎడ్లంకకు చెందిన రేపల్లె దుర్గాప్రసాద్ అలియాస్ చినబాబుకు చెందిన రెండు గేదెలు విద్యుత్ వైర్లు తెగిపడటంతో మృత్యువాత పడ్డాయి. బాధితుడు తెలిపిన వివరాలు ప్రకారం మేత మేసేందుకు పాడి గేదె, సూడి గేదెను పొలానికి తోలుకెళుతున్న సమయంలో ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగిపడటంతో రెండు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. పశువులపై ఆధారపడి జీవనం సాగించే చినబాబు రెండు గేదెలు విద్యుత్‌షాక్‌తో చనిపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

బీసీ సంఘం మండల అధ్యక్షులకు నియామక పత్రాల అందజేత



అవనిగడ్డలో నియామక పత్రాలు అందుకున్న వారితో ఎమ్మెల్యే సింహాద్రి

అవనిగడ్డ: నియోజకవర్గంలోని ఆరు మండలాలకు ఎన్నికైన బీసీ సంఘం అధ్యక్షులకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు నియామక పత్రాలు అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నికైన వారికి ఎమ్మెల్యే సింహాద్రి, ఏపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు వారికి నియామక పత్రాలు అందించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మారేష్ పర్యవేక్షణలో నియోజకవర్గ అధ్యక్షుడు కోలా హరికృష్ణ ఆధ్వర్యంలో నాగాయలంక మండల అధ్యక్షుడిగా వనమాల రమేష్‌బాబు, కోడూరు లంకే రవి, మోపిదేవి కారుమూరి శివనాగరాజు, అవనిగడ్డ నాగిడి శ్రీనివాసరావు, చల్లపల్లి మట్టా ప్రకాష్‌బాబు, ఘంటసాల మండలానికి డొక్కు అర్జునరావులను నియమించారు. కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, సర్పంచ్ దాసరి విజయకుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

- గుడివాడటౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో గురువారం కంటి, చర్మవ్యాధుల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు టి.తిరుపతి రెడ్డి తెలిపారు. స్థానిక కోతిబొమ్మ సెంటర్ వద్ద గల ప్రతిభ గార్డెన్స్‌లో శిబిరం జరుగుతుందన్నారు.

పలు ప్రాంతాల్లో భారీ వర్షం



కోడూరులో కురుస్తున్న వర్షం

మచిలీపట్నంటౌన్/కోడూరు: మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. అంతర్గత రహదారులు జలమయమై వాహనదారులు, పాదచారులు ఇబ్బందులకు గురయ్యారు. కొంతకాలంగా ఎండలకు అల్లాడిన ప్రజానీకం వర్షం కురవడంతో కొంత ఊపిరి పీల్చుకున్నారు.

శాస్త్రోక్తంగా ఆంబోతుకు అంత్యక్రియలు



కోడూరులో ఊరేగింపు నిర్వహిస్తున్న ప్రజలు

పాముకాటుకు గురై ఆంబోతు మరణించడంతో ప్రజలు ఆ ఆంబోతుకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలు నిర్వహించిన ఘటన కోడూరు మండలంలో చోటు చేసుకుంది. 15 ఏళ్ల క్రితం కోడూరు వెంకటేశ్వరస్వామివారి దేవాలయం వద్ద ఆంబోతును వదిలేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతంలోనే ఉంటుంది. సోమవారం అర్ధరాత్రి సమయంలో మెరకగౌడపాలెం వద్ద ఆంబోతు పాముకాటుకు గురైంది. మంగళవారం ఉదయం ఆంబోతు మృతి చెందింది. ప్రత్యేక వాహనంపై డప్పువాయిద్యాలు, మేళతాళాలు, బాణాసంచా వెలుగుల మధ్య ఆంబోతును ఊరేగించి, అంత్యక్రియలు నిర్వహించారు. – కోడూరు